## క్లుప్తంగా

### సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



వనపర్తి రూరల్: పెబ్బేరు మండలంలో పలువురికి సీఎం సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పెబ్బేరులో పట్టణానికి చెందిన బజారు బాలరాజుకు రూ.60వేలు, భాస్కర్ రూ.35వేలు, పాతపల్లి గ్రామానికి చెందిన హైమావతికి రూ.10వేలు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్ లబ్ధిదారులకు అందజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలపల్లి సురేందర్‌గౌడ్, రామన్‌గౌడ్, రవీందర్‌నాయుడు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

పాన్‌గల్: మండలంలోని మంగళ్లపల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మండల కాంగ్రెస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, రవికుమార్, బ్రహ్మయ్య భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామానికి మూడు ఇళ్లు మంజూరైయ్యాయన్నారు.మాజీ సర్పంచ్ అంజి, రవిశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

### మహాధర్నాకు తరలిన పీఆర్‌టీయూ నేతలు

కొత్తకోట: 'సీపీఎస్ అంతం పీఆర్‌టీయూ పంతంగా' తలపెట్టిన మహాధర్నాలో భాగంగా హైదరాబాద్‌లో ధర్నాచౌక్, ఇందిరాపార్క్ దగ్గర మహాధర్నా కార్యక్రమానికి కొత్తకోట, మదనాపురం మండలాల నుంచి పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం తరలివెళ్లారు. ధర్నా కార్యక్రమానికి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బౌద్ధారెడ్డి, ప్రధాన కార్యదర్శి సూరచంద్రశేఖర్, కొత్తకోట మండల అధ్యక్షుడు సత్యనారాయణ, బాలరాజు, మదనాపురం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్‌నాయక్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, భక్తరాజు, లక్ష్మయ్య, సుదర్శన్‌రావు, బాలరాజ్, లక్ష్మణ్, రాములు, సురేష్‌రెడ్డి తదితరులు తరలివెళ్లారు.

### దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల నమోదు తప్పనిసరి

వీపనగండ్ల: దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగుల పేర్లను ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని మండల వైద్యాధికారి వంశీకృష్ణ అన్నారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాధిగ్రస్తుల పేర్లు నమోదు, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కార్డు, మిషన్ మధుమేహ బెనిఫిషియర్ తదితర అంశాలపై వైద్యసిబ్బందికి అవగాహన కల్పించారు. ఏఎన్ఎంలు, ఆపరేటర్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

ఆత్మకూర్: ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ శశిధర్ అన్నారు. సోమవారం ఆయా వార్డుల్లో అధికారులు, కార్మికులతో కలసి 100 రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌ఎడుకేటర్ సురేందర్‌గౌడ్, వార్డుల అధికారులు కాషన్న, ముబ్బషీర్, అశోక్, మోహన్‌సాగర్, ఝాన్సీరెడ్డి ఉన్నారు.

### అనారోగ్యంతో మాజీ ఎంపీపీ మృతి

పాన్‌గల్: మండల మాజీ ఎంపీపీ ముంత రాములుయాదవ్ (88) అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. మండలంలోని తెల్లరాళ్లపల్లి గ్రామానికి చెందిన ఆయన 2001-06 సంవత్సరంలో టీడీపీ నుంచి మండల పరిషత్ అధ్యక్షుడిగా పనిచేశారు. ఆయన మృతి పట్ల గ్రామస్తులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ నాయకులు సంతాపం ప్రకటించారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతురులు ఉన్నారు.

# అడుగుకో గుంత.. తప్పని చింత



నాచహల్లి శివారులో రహదారిపై భారీగా గుంతలు

- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- అదుపుతప్పితే అంతేసంగతి

వనపర్తి రూరల్: జిల్లాకేంద్రం నుంచి పెబ్బేరుకు వెళ్లే ప్రధాన రహదారిలో భారీ వర్షాలకు ఎక్కడ చూసినా గుంతలే.. రోడ్డు మధ్యలో ఏర్పడిన పెద్ద గుంతలపై లారీలు, ట్రక్కులు, బస్సులు, వెళ్లే కొద్దీ అవి మరింత లోతుగా మారాయి. ఈ గుంతలు ప్రయాణికులకు అసౌకర్యం కలిగించడమే కాదు.. ద్విచక్ర వాహనదారులకు యమపాశాలై మారి ప్రమాదాలకు నిలయంగా మారాయి. గుంతలను తప్పించే క్రమంలో వాహనాలు అదుపుతప్పడం, ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ఢీకొట్టడం తరచూ జరుగుతోందని పలువురు ప్రయాణికులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వనపర్తి నుంచి నాచహల్లి గ్రామం వరకు వర్షాలకు భారీగా గుంతలమయంగా మారి ఇబ్బందులకు గురవుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. వనపర్తి నుంచి ఘనపురం వెళ్లే రహదారిలో చిట్యాల నుంచి గురుకుల పాఠశాల వరకు వర్షాలకు రోడ్డుపై భారీగా గుంతలు ఏర్పడి ప్రయాణికులకు నరకప్రాయంగా మారింది. నిత్యం ఈ రహదారులపై జిల్లా కేంద్రానికి వేల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగిస్తున్నప్పటికీ రహదారుల నిర్మాణం, మరమ్మతులు చేపట్టకపోవడం అధికారుల పనితీరును తెలియజేస్తుంది.



పెద్దగూడెం క్రాస్‌రోడ్డు మలుపు వద్ద ప్రధాన రహదారి ఏర్పడ్డ గుంతలు

అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారుల నిర్మాణాలు, మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు. గుంతల రహదారులతో కారణంగా రాత్రివేళలో రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతుండడంతో పాటూ వాహనాలు త్వరగా కాలం చెల్లుతున్నాయని వాపోతున్నారు. ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు అనేక ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. రాతివేళలో గుంతల రోడ్లలో పడి అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. వనపర్తి నల్లచెరువు అలుగు దగ్గర నుంచి చిట్యాల బ్రిడ్జి వరకు, వనపర్తి నుంచి నాచహల్లి వరకు కురిసిన వర్షాలకు గుంతలు ఏర్పడి అస్తవ్యస్తంగా తయారైంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రహదారుల మరమ్మతులు, నిర్మాణాలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

#### ఎక్కడ చూసినా గుంతలే

పెబ్బేరు నుంచి నాచహల్లి వరకు గత ప్రభుత్వంలో కొత్తగా బీటీ రహదారి నిర్మాణం చేశారు. అక్కడినుంచి వనపర్తి వరకు రహదారి నిర్మాణం చేపట్టాలి. నాచహల్లి నుంచి వర్షాలకు ఎక్కడ చూసినా గుంతలే కనిపిస్తాయి. ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేయాలంటే భయం వేస్తుంది. కనుక అధికారులు స్పందించి గుంతలో డస్టు వేయకుండా బీటీతో మరమ్మతులు చేపట్టాలి.

– గూనమోని పరశురామ్, సూగూరు

#### ప్రమాదాలకు గురవుతున్నాం

ఘనపురం నుంచి గురుకుల పాఠశాల వరకు, వనపర్తి పట్టణం నుంచి నల్లచెరువు అలుగు వరకు కొత్తగా బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. మధ్యలో చిట్యాల గ్రామశివారులో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో వర్షాలకు గుంతలు ఏర్పడి అనేక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇకనైనా అధికారులు రోడ్డు మరమ్మతులు చేపట్టాలి.

– వెంకట్‌రెడ్డి, వనపర్తి

#### త్వరలో పరిష్కరిస్తాం

వనపర్తి పట్టణం నుంచి పెబ్బేరు రహదారిపై భారీ వర్షాలకు ఏర్పడ్డ గుంతలు ఏర్పడ్డాయి. ప్రతిపాదనలు పంపించాం. మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయి. త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం.

– రాకేష్, ఆర్‌అండ్‌బీ ఏఈ, వనపర్తి

## యుద్ధ ప్రాతిపదికన రహదారుల మరమ్మతు చేయాలి

వనపర్తి: ఇటీవల ఆయా జిల్లాలో కురిసిన భారీ వర్షాలవల్ల నష్టపోయిన పంచాయతీరాజ్, రోడ్లు భవనాల, విద్యుత్, ఇరిగేషన్ కాల్వలు, చెరువులు, తదితర శాఖలకు సంబంధించిన మరమ్మతు పనులు త్వరతగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం సెక్రటేరియట్‌లో సీఎం, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరదల వల్ల నష్టం జరిగిన జిల్లాలకు తక్షణసాయం కింద రూ.1500 కోట్లు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆదర్శ్‌సురభి మాట్లాడుతూ.. జిల్లాలో ఇరిగేషన్ శాఖకు సంబంధించి 25 ధ్వంసం జరిగాయని, ఇప్పటివరకు 6 మరమ్మతులు చేయించామని, ఇంకా 19ప్రోగ్రెస్‌లో ఉన్నాయన్నారు. రోడ్లుభవనాల శాఖకు సంబంధించి 19 చోట్ల 20.60కి.మీలు ధ్వంసం జరిగిందన్నారు. తాత్కాలిక మరమ్మతులకు రూ.120లక్షలు, శాశ్వత పరిష్కారానికి రూ.28.55 కోట్లు అవసరమవుతాయన్నారు. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి వనపర్తి జిల్లాలో 17ప్రాంతాల్లో 3.451కి.మీ రోడ్డు డ్యామేజ్ జరిగిందన్నారు. తాత్కాలిక మరమ్మతులకు రూ.43.60లక్షలు, శాశ్వత మరమ్మతులకు రూ.9.35కోట్ల నిధులు ప్రతిపాదనలు పంపించామన్నారు. వ్యవసాయశాఖకు సంబంధించి జిల్లాలో 1,149 మంది రైతులకు సంబంధించిన 1,439ఎకరాల్లో ప్రాథమిక పంటనష్టం అంచనా వేశామన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లికృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, లక్ష్మణ్, వేంనరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకష్ణారావు, జిల్లా నుంచి అదనపు కలెక్టర్లు ఖీమ్యానాయక్, యాదయ్య, అదనపు ఎస్పీ వీరారెడ్డి, ఆర్డీఓ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లు కోల్పోయిన బాధితులను ఆదుకోవాలి



బాధితులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీరం

పాన్‌గల్: మండలంలోని కేతేపల్లి గ్రామంలో ఆర్‌అండ్‌బీ రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కేతేపల్లి గ్రామంలో ఇళ్లు కోల్పోయిన బాధితులను కలిసి వారి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రోడ్డువిస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నా అధికార పార్టీ నాయకులు మాట తప్పారన్నారు. గ్రామంలో నిలిచిన రోడ్డు విస్తరణ పనులను పునరుద్ధరించాలన్నారు. గ్రామంలో చెరువులు, కుంటలు అలుగులు పారుతున్న ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తప్పడం లేదన్నారు. గ్రామంలోని బీసీ ప్లాట్లకు తాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు.

**మృతుల కుటుంబాలకు పరామర్శ..**

మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టు శ్రీనివాస్‌రెడ్డి తండ్రి వేమారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు అడ్వకేట్ రవికుమార్ చిన్నాయన బంగారయ్యలు ఇటీవల మృతి చెందారు. ఆయా కుటుంబాల గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులను, గోప్లాపూర్ గ్రామంలో ప్రమాదంలో తీవ్ర గాయాలైన ఎల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు వీరసాగర్, అడ్వకేట్ రవికుమార్, వెంకటయ్యనాయుడు, తిలకేశ్వర్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, దశరథనాయుడు, సుధాకర్‌యాదవ్, శేఖర్, శ్రీనివాసునాయుడు, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌నాయుడు పాల్గొన్నారు.

## రైతులకు తప్పని యూరియా కష్టాలు





పీఏసీఎస్ కార్యాలయ ఎదుట వేచి ఉన్న రైతులు

గోపాల్‌పేట: అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నా రైతులకు యూరియా కష్టాలు మాత్రం తప్పడం లేదు. రోజులు అయ్యాక యూరియా వేసినా ఫలితం ఉండదని సరైన సమయంలో పంటకు యూరియా చల్లితేనే ఫలితం ఉంటుందని రైతులు వాపోతున్నారు. సోమవారం ఉదయం మండల కేంద్రంలోని పీఏసీఎస్ వద్దకు కొందరు రైతులు యూరియా కోసం వచ్చి పాస్‌పుస్తకాలు లైన్‌లో పెట్టారు. ఆ తర్వాత పీఏసీఎస్ సిబ్బంది వచ్చి యూరియా లేదు మంగళవారం వస్తుందని చెప్పారు. దీంతో రైతులు అధికారులపై మండిపడ్డారు. రైతులకు కావల్సిన యూరియా అందుబాటులో ఉంచకుంటే ఎలా అని రైతులు అధికారులపై మండిపడ్డారు. ఇదే విషయం వ్యవసాయ అధికారులను వివరణ కోరగా ప్రస్తుతం యూరియా లేదని మంగళవారం తప్పకుండా స్టాక్ వస్తుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

## ట్యాబ్‌లను అప్పగించిన ఏఈవోలు



ట్యాబ్‌ను ఏడీఏ దామోదర్‌కు అందజేస్తున్న దృశ్యం

కొత్తకోట రూరల్: కొత్తకోట డివిజన్ పరిధిలోని అన్ని మండలాల వ్యవసాయ విస్తరణాధికారులు తమకు అందించిన ట్యాబ్‌లను ఏడీఏ దామోదర్‌ను కలిసి సోమవారం అందజేశారు. జాయిన్ అయినప్పుడు వీరికి అందించిన ఈ ట్యాబ్‌లు ప్రస్తుతం రైతుభరోసా, రైతుబీమా, పంటనమోదు, రైతునమోదు, విత్తనాల ఆన్‌లైన్ నమోదుకు సరిగా పనిచేయకపోవడంతో ఏడీఏకు ఏఈవోలు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న ఏపీకే ఫైళ్లు ఈ ట్యాబ్‌లలో ఇన్‌స్టాల్ కాకపోవడంతో, ఏఈవోలు తమ సొంత మొబైల్‌ఫోన్లలో వాటిని ఇన్‌స్టాల్ చేసుకొని పనులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, ఏపీకే ఫైళ్లను వ్యక్తిగత ఫోన్లలో ఉపయోగించడం వల్ల గోప్యతకు భంగం కలుగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఏఈవోలు రవీందర్‌రెడ్డి, నందకిషోర్, హరిత, అనిత, రజిత తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ వినతి



కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి గ్రామ శివారులోని 371 సర్వేనంబర్‌లో ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమిస్తున్నారని రెవెన్యూ అధికారులు ఆ భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలంటూ గ్రామస్తులు సోమవారం తహసీల్దార్ యం.వెంకటేశ్వర్లను కలిసి వినతిపత్రం అందజేశారు. సర్వేనెంబర్ 375 ప్రైవేట్‌భూమి పక్కనే సర్వేనెంబర్ 371 ప్రభుత్వ భూమి ఉండటంతో 375 సర్వే నెంబర్‌లోని ప్లాట్ నంబర్ 1 చెందిన వ్యక్తి తన ప్లాటు 371లో ఉందంటూ పంచాయతీ అధికారులను సైతం పక్కదారి పట్టించి ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణ పనులు చేపట్టాడు. పక్క పక్కన ఉండడంతో ప్లాట్‌నెంబర్ 1 సంబంధించిన వ్యక్తులు అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఇంటి నిర్మాణం చేపడుతున్నారు అంటూ గ్రామస్తులు తహసీల్దార్ దృష్టికి తీసుకొచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బీసీ సంక్షేమ సంఘం జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ భీమన్ననాయుడు, యాటకిరి అంజన్న, డీసీసీబీ డైరెక్టర్ నాగరాజు, మాజీ వార్డు సభ్యులు నక్కల శాంతన్న, డీలర్ శ్రీనివాసులు, వెంకటేష్, మొగులన్న, కొత్త శ్రీనివాసులు, హోటల్ రాజు, బక్క గోవర్ధన్ ఉన్నారు.

## తొమ్మిది రోజులకే నిమజ్జనాలు పూర్తిచేయాలి



ఎస్సైకి వినతిపత్రం అందజేస్తున్న నిర్వాహకులు

ఆత్మకూర్: తొమ్మిది రోజులకే వినాయకుల నిమజ్జనోత్సవాన్ని పూర్తి చేసుకోవాలని పెద్దమ్మతల్లి దేవాలయ కమిటీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్ అన్నారు. సోమవారం స్థానికులతో కలిసి ఈ నెల 4న జరిగే గణనాథుల నిమజ్జనానికి సహకరించాలని ఎస్సై నరేందర్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే కమిషనర్ శశిధర్, మార్కెట్‌కమిటీ చైర్మన్ రహ్మతుల్లా, రమాకాంత్ పరమేశ్వరస్వామి చెరువు పరిశీలించారు. కార్యక్రమంలో గంగాధర్‌గౌడ్, రవియాదవ్, నల్గొండశ్రీను, బాలకృష్ణ, నాగేశ్వర్, ఉన్నారు.

అమరచింత: ఈ నెల 4న పట్టణంలో వినాయక నిమజ్జనం నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జి.రాజశేఖర్ తెలిపారు. మధ్యాహ్నం 1 గంటలకు శోభయాత్ర ప్రారంభం అవుతుందని రాత్రి 10 గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఉత్సవ కమిటీ ఎస్ఐ స్వాతికి ఆహ్వాన పత్రం అందించామన్నారు. ఉపాధ్యక్షుడు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి కుమ్మరి బాలకృష్ణ, కార్యదర్శి నరేష్, కోశాధికారి రాకేష్‌గౌడ్, భాస్కర్, పాల్గొన్నారు.

## నేటి నుంచి మద్దులేశ్వరి ఉత్సవాలు



మద్దులేశ్వరి మాత ఆలయం

అమరచింత: పద్మశాలి కులస్తుల ఆరాధ్యదైవంగా పూజలందుకుంటున్న మద్దులేశ్వరి మాత బోనాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఆలయంలో సోమవారం మాత మూలవిరాట్‌ను కృష్ణాజలాలతో అభిషేకించి బెల్లం పానకం, పప్పులను నైవేద్యంగా సమర్పించి పూజలు నిర్వహించారు. మంగళవారం అమ్మవారికి తొలి బోనంను సమర్పించి నైవేద్యం సమర్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం సద్దిబోనంను అమ్మవారికి సమర్పించడంతో బోనాలు ముగుస్తుందన్నారు. శ్రావణమాసం అనంతరం బోనాలు పద్మశాలి కులస్థులు ఘనంగా నిర్వహించడం ఆనాదిగా వస్తుందన్నారు. ఏర్పాట్లను పద్మశాలి సంఘం నాయకులు పర్యవేక్షిస్తూ ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలకంరించారు.

### కూలిన మట్టిమిద్దె..



కొత్తకోట రూరల్: ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని కనిమెట్ట గ్రామానికి చెందిన మంద బుడ్డమ్మ మట్టిమిద్దె ఆదివారం రాత్రి కూలిపోయింది. ఆదివారం రాత్రి ఇంటి ఆరుబయట నిద్రిస్తుండటంతో మిద్దె కూలిపోగా కుటుంబ సభ్యులు ప్రాణాలతో బయటపడ్డారు. వితంతు పింఛన్ ఆధారపడి జీవిస్తున్న బుడ్డమ్మ ఉండేందుకు ఇల్లు లేకపోవడంతో దీనస్థితిలో ఉందని, ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## బీసీ బిల్లు ఆమోదం హర్షణీయం



మదనాపురంలో బాణా సంచ కాలుస్తున్న కాంగ్రెస్ నాయకులు



కొత్తకోటలో సంబరాలు జరుపుకొంటున్న కాంగ్రెస్ నాయకులు

మదనాపురం: మండలకేంద్రంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి ఆదేశానుసరం సమన్వయ కమిటీ కో–ఆర్డినేటర్ సుక్క మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ సవరణ బిల్లులకు ఆమోదించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కొత్తకోట: పంచాయతీరాజ్ చట్ట సవరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లులను ఉభయసభలు ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం కొత్తకోట చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మార్కెట్‌చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆమోదించడం చారిత్రక నిర్ణయమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బీచుపల్లి యాదవ్, పట్టణ అధ్యక్షుడు మేస్త్రి శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ డాక్టర్ పీజే.బాబు, కృష్ణారెడ్డి, ఎన్‌జే.బోయేజ్, చర్లపల్లి శేఖర్‌రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్, జేఎం.మిషేక్, సాయిరెడ్డి, రాములు, మోహన్‌రెడ్డి, గఫార్, ముస్తఫా, సంద వెంకటేష్, పెంటన్న యాదవ్, బాలరాజు, సూరి, రాజు, మన్నెం పాల్గొన్నారు.

## 2029లో కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో కలిపేస్తాం



కొత్తకోటలో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు



చిమనగుంటపల్లి గ్రామంలో రాహుల్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

వనపర్తి రూరల్: కాంగ్రెస్ పార్టీని ప్రజలు బంగాళాఖాతంలో కలిపేస్తారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు అన్నారు. కాంగ్రెస్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ పీఎం నరేంద్ర మోదీ తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం మండల బీజేపీ అధ్యక్షుడు సందా వెంకటేష్ ఆధ్వర్యంలో చిమనగుంటపల్లి గ్రామంలో రోడ్డుపై బీజేపీ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీల సారథ్యంలో కాంగ్రెస్ కేవలం మూడు రాష్ట్రాలకు పరిమితమైందని పతనానికి కూతవేటు దూరంలో ఉందన్నారు. పీఎం మోదీ మాతృమూర్తిపై అనుచిత వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాహుల్‌గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్, శ్రీనివాసులు, వాకిటి నీలేందర్ లక్ష్మీకాంతరెడ్డి, జైపాల్‌రెడ్డి, చిన్నయ్యయాదవ్, గుట్టకాడి అంజి,కుమార్, కార్తిక్, అనిల్, శివ, కరుణాకర్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట: కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలుపర్చాలని లేదంటే ప్రభుత్వం గద్దె దిగిపోవాలని పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి బాలు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం పార్టీ పట్టణశాఖ ఆధ్వర్యంలో కొత్తకోట చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న ఏ ఒక్క హామీని సంపూర్ణంగా నెరవేర్చలేదని పేర్కొన్నారు. మహిళలకు రూ.2,500 ఇవ్వాలని, రైతులకు ఎకరానికి రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, రూ.2వేల రూ.4వేలకు పెంచి ఇవ్వాలని, దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలు అమలు చేయాలన్నారు. నిరసనలతో పట్టణ అధ్యక్షుడు వనపర్తి శ్రీనివాస్‌రెడ్డి, చీర్ల నరసింహ, పాల్గొన్నారు.



వనపర్తిలో వినాకుడి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మున్సిపల్ డీఈ యూనోస్



దుప్పల్లిలో ఏర్పాటు చేసిన వినాయకుడు

## కొనసాగుతున్న పూజలు

సాక్షి నెట్‌వర్క్ : జిల్లాలో భక్తులు భక్తిపారవశ్యంతో గణనాథుడిని పూజించారు. సోమవారం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వినాయకులను నిమజ్జననానికి తరలించారు. భక్తి భజనలు, చిన్నారుల ఆట పాటలతో సమీప చెరువుల్లోని నిమజ్జనం చేశారు.



అచ్యుతాపురం గ్రామంలో వినాకుడికి పూజలు



ఖిల్లాఘనపురం: సోళీపురంలో నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు



ఆత్మకూర్ బీసీ కాలనీలో అన్నదానం

### రోడ్డుప్రమాదంలో ముగ్గురికి గాయాలు

పాన్‌గల్: రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలైన సంఘటనపై సోమవారం కేసు నమోదైనట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని దొండాయిపల్లి గ్రామానికి చెందిన శాంతమ్మ, కూతురు ఐశ్వర్య, మనువడు సాత్విక్ ముగ్గురు కలిసి గత నెల 20వ తేదీన మాందాపూర్ గ్రామానికి నడుచుకుంటూ వెళ్తున్నారు. కేఎల్ఐ కాల్వ బ్రిడ్జి దగ్గర దొండాయిపల్లి గ్రామానికి చెందిన మండ్ల సురేష్ బైక్‌పై వెళ్తుండగా అపి ముగ్గురు బైక్ ఎక్కారు. ఈ క్రమంలో అన్నారం వైపు నుంచి కారు వచ్చి బైక్‌ను ఢీ కొనడంతో శాంతమ్మ, ఐశ్వర్య, సాత్విక్ కింద పడి తీవ్రగాయాలయ్యాయి. అన్నారం గ్రామానికి చెందిన గడ్డం రాములుకు చెందిన కారు ఢీ కొనడంతోనే గాయాలయ్యాయని శాంతమ్మ సోమ వారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.